సరయేవో నుండి ఏకశిలకు

(కవితలు)

మూలం

డా॥ ఆయెషా జహిరోవిక్ డెజ్‌మిలా
Litt. Dr.
బోస్నియా - హర్జ్‌గోవినా

ఆంగ్లం నుండి అనుసృజన

డా॥ టి. శ్రీరంగస్వామి Ph.D
వరంగల్లు - 506 009 ఇండియా

శ్రీలేఖ సాహితి
ఇ.నెం. 5-11-481, విద్యారణ్యపురి
వరంగల్లు - 506 009 ఆం. ప్ర.

from SARAJEVO to EKASHILA

(FREE VERSE)

ORIGINAL

AJ̌SA DŽEMILA ZAHIROVIĆ
Litt. Dr.
Bosnia and Herzegovina

TRANSCREATIONS FROM ENGLISH

Dr. T. SRIRANGA SWAMY M.A., Ph.D.
Warangal - 506 009 INDIA

SRILEKHA SAHITHI,
H.No. 5-11-481, Vidyaranyapuri,
Hanamkonda, Warangal - 506 009, A.P., INDIA

from Sarajevo to Ekashila Free verse
transcreation from English by
Dr. T Sriranga Swamy, India - Original
Ajasa Zahirovic of Bosnia

Published : Sept 1998

Srilekha Publication No. 23

Price Rs. 30/-

Copies can be had from :
VISHALANDHRA BOOK HOUSE,
Hyderabad, India and its Branches

Printed at :
Sri Shanthi offset Printers,
H.No. 4-10-29, Chowrasta, Hanamkonda -India -506 001
Ph : 08712 - 79541

This transcreations
to my friend
Mr. Palleru Veera Swamy

with Love
Sriranga Swamy. T

INTRODUCTION

"Royal swan, National poet"
Dr. **SESHENDRA SHARMA GUNTOORU**

Dr T. Sriranga Swamy, the well known poet and critic of Telugu literature has brought great delight to the lovers of poetry by carrying like the morning breeze, the scent, the colour and the taste, the soil of Bosnia through his present transcreation of the poetry of Ms. Ajsa Dzemila Zahirovic of Bosnia - Herzagovina. He has broken the barriers of language in which the people of those languages are caged. Translation (or transcreation) is the culture of modern times; It was the important branch of literature in the ancient times also. Translation builds bridges between countries and nations and wakes up mankind to the great truth of its oneness.

The poems of Ms. Ajsa are like spring flowers. They are the genine expressions of his intensly felt emotion.They steal your heart and make your identify yourself with the poet, unawareness. It is the magnetic power of the poetic word whose life-breath is by the Vedic Rishis "యోఅపామ్ పుష్పమ్ వేదపుష్పవాన్ భవతి". If the creation is flower, the emotion of love is its posses and perfume love is the genesis perpetuation of creation. సోంకామయత సతపస్తప్త్వా ఇదమ్ సర్వమ్ అసృజత్" (వేదం) "Love is the sovereign of the psychic world. It brings and sustains the perpetuity of creation. Feelings of Kindness, Sympathy, Sacrifice and soon are all the kins of love. Love ruled the world since the begining of creation and gave birth to immortal literature around the world. Love has been the fulcrum of all the epics of the world. In Ramayana, his wife Sitha having been stolen away Ravana, Rama becomes made with grief. He asks trees, rivers, hills all objects of creation. Whether they saw his beloved wife. He asks a KADAMBA tree."కదంబ,యదిజ్ఞ్యాయేశంస సీతాంశుభావనా' Kalidas also in his "Megha sandesham', gives expression to the same state of mind - "కామార్తాహి ప్రకృతి కృపణాః చేతనా చేతనేషు-"

Like the famous Sitha and Rama, we have Hellen of Troy and Paris in Homers Illiad; Similarly Beartrice in Donte's "Devine Comedy", then Romeo and Juliet, Laila and Majnu, Heer Ranja are soon. In the modern times the story on love by Guy De Muppassant is famous; it unfolds the great truth of love being the ruling passion of all that lives. That is why the ancient Indian poetics places love (SRUNGARA) on the top most pedastal among all "RASAS" (emotions)

Ms. Dzemila's poetry indicates that Bosnia has immerse treasure of poetry and was fertile creative soil. Well Bosnia, of course has been in the pages of history from ancient times; like all the Balkan states, it was subjected to frequent invasions in the ancient, the Mideeval and Modern times by the Byzan time rulers the Ottoman Turks, the German imperealism in different forms and ever so many. The population of the Balkans are generally, considered to be Slavarian

race and language. Justinian I (6th C., A.D.) was supposed to have slav blood in him. The slavs in course of time settled down finally in what are now called Serbia. Crotia, Sloveria, Montenegra, Bosnia and Herzegovina, Mecedonia and the two autonomous provinces of Kosova and Vajvadina. Yugoslavia has been the parts in two hands the so called great powers of Eurpoean politics Yugoslavia is a federal structure dismenteled and reassemble and dismembered again according to the political advantage of the major prayers of politics. Due to rebellian of two provinces sloveria and Croatia, the federal unity was endengerued again in 1990. This is ofcourse current History as every body knows. It may be recalled that it was in Bosnia that the Great War, now called First World War, found its immediate cause. Events rendering to the war were presepitated in June 28th of 1914 by the assassination of the Arch Duke Francis Ferdinond and heir to the Austrian Empire, when he was on a state visit to 'SARAJEVO', the capital of Bosnia. Soon flames of war enveloped Europe and parts of Asia first time Woodrow Wilson the president of U.S.A. involved his country in the political conflicts of the European powers. It is a part of the history of the first quarter of our own century.

Having been over run be several invasions enormous blood shed, suffering and sorrow, the land of Bosnia must have passed through excrucieting experiences shaking the very roots of life, there by rendering the soil, vibrant with emotional conversions and that is the breeding soil of poetry.

One word about Yugoslavia - the word Yugoslavia was spelt as Jugoslav in the days of great war and before, though 'J' was pronounced as 'Y' in speech. Though the intelectuals of England raised their voice against this in-consistancy in education and advocated phonetic spelling, notably George Bernard Shaw himself, the English being genetically conservative, did not move for a change. However Jugoslav came to be spelt as Yugoslav.

This transcreation of Dr. T. Sriranga swamy compells the presentation of the wider picture of Bosnia and the charm of its History.And Dr. Sriranga Swamy deserves great appreciation to the Telugu speaking people. Dr. Swamy is adept at the aesthetic choice of words of literacy vocabulary and his transcreations is really enchaunting.

I congratulate him for his successful adventure of journeying into distant lands and enriching his people with the splendid waves that he brings.

Dt.22-8-98 **SHESHENDRA**

Gyanbagh palace
Goshamahal, Hyderabad
Andhrapradesh, India

FOREWORD

Prof. V.V.B. Rama Rao

Dr. T. Sriranga Swamy's book of transcreated poems may open up possibilities of more poets in our own language taking up similar work whenever they come across impressive pieces of poetry in other languages they read. Translation as an art is nearer to poetry than pottery though the two are highly personalised in that the quality of the product thrives on independence, not so much on 'industrilisation'. The intensely personal communicative programme, though originally directed to a specific target, has to be, at the hands of the translator, re-guided to a different target, separated by space, time, language and expressive devices. Hence the logistics are dictated more by the heart than by the mere head; more by free; unfettered, devoted minds, than by robot-like mercenaries. Love of the original author / poet inspires the translator who in his labour gets transformed into a transcreator for whom the lines between himself and the original author / poet becomes sometimes thin, sometimes imperceptible and sometimes even non existent. There can be no transgression or sacrilege in devout acts of worship for what matters is the devotion and not the formal, external manifestations of a ritual.

A fresh target readership in a fresh scenario with, possibly, a mindset far removed from the initial makes the task of translation onerous. Translating for foreigners and translating from foreign writers make more demands on the practitioner. Translation of a piece from one language into antoher for people sharing a common heritage and national ethos is surely less exacting. And then there could be many ends for the exercise yielding difficult shades, the pedagogic, the formal, the literal and the literacy, culture-specific or intra-cultural. The list always remains open-ended for the possibilities and the needs are not limited.The appeal too could be varying between passing on information and communication of a subjective, imaginative experience.

Dr. T. Srirangaswamy's renderings (he calls them transcreations with good reason) of the English poems of a Bosnia poet Ajsa Dzemila Zahirovic is a journey into a none-too-common area of literary endeavour. Before trying to assess the merits of the transcreations of a European poet's verse in English into Telugu. I must admire the love of poetry in the transcreator. Sarajevo in Bosnia has been brought to Ekasila (our own Warangal) in our mother land. Poetry has no barriers and we get the feel of the European's imagination by reading the verses in Telugu. Ideas, elemental passions and fine imaginative

sentiments know no boundaries. The European poet feels much the same as his counterpart in our land when he says 'Deceit has no habit of speaking truth,' (Poem 4) Then there is the poem 6, which it is easy to believe is written by an Indian. One very noticeable thing about the little collection is that a movement or an 'ism' does not inspire it. These are imaginative excursions into the mind of a lover who is cerebral and devout:more ideal and more poetic than a proselytiser.The transcreator sometimes takes liberties with culture-specifics and replaces them with Indian near equivalents; some times retains them. The reason for this is not far to find or difficult to appreciate. The example for the first is in the poem 36 where "pushpaakshatalu and dakshina nayakudu" are brought in which could not have been imagined or meant by the original poet; the example for the second is retaining the 'willow' in poem 30. But this kind of taking liberties is warranted to bring in whiffs of fresh breeze, to sharpen the awareness that poets anywhere could be on the same length.

The efforts of Dr. Sriranga Swamy deserve praise. Readers who are used to taking flights into the realms of teh imaginative are happy that these are poems of the regions of the delicate sensibility. Readers would be beholden both to the European poet and the Telugu transcreator.

June26, 1998

Dr. V.V.B. Rama Rao

C-7, New Twonship
BTPS-Badarpur
New Delhi - 110 044

ABOUT THIS TRANSCREATION

Professor **S. *LAXMANA MURTHY***

Dr T.Sri Ranga Swamy has translated a bunch of thirty three poems of Dr Ajsa Dzemila Zahirovic of Sarajevo. He has based his translation on the English version made available to him. He has titled his Telugu rendering as FROM SARAJEVO TO EKASILA, the two towns distanced each other by several thousand miles. For poetry, distances do not exist, since it is the only means for the human souls to communicate with one another, beyond the barriers of race, language ane religion. Hence Sarajevo and Ekasila become one - the original text and translation discover each other. Dr. Swamy has wisely refrained from making a literal translation of the slavic poems. He has conveyed the spirit of the poems as he has experienced it. His Telugu rendering is sensitively evocative. The poems of Dr. Zahirovic have a haunting quality about them; they linger long in memory with a delicate resonance. Dr. Swamy has captured it. We do not fail to recognise its merit. The first two poems are enough to prove my point.

The poems are a significant addition to Telugu Free-verse-poetry in general and to the technique of translation in particular. Translations often fail. Happily for us this one succeeds. We hear the anguished voice from a trouble-torn nation.

Dr. Swamy deserves out thanks for this skillful translation.

August 8, 1998

Dr. S. Laxmana Murthy

Deprtment of English,
Kakatiya Universitry, Warangal - 506 009
INDIA

MY FRIEND

Prof. R.S. GANESHWARA RAO

Born in 1950 in Parlapally village in Andhra Pradesh in a traditional Brahmin family of Vedic scholars, Dr. T. Sriranga Swamy is a self-made man. He did his B.Com. and later M.A. in Telugu as an external candidate. As he already had a thorough grounding in Sanskrit and Telugu literature and published several essays on literary topics, he completed his Ph.D. directly, without doing M.Phil, on 'Viswanatha's Krishna Kavyalu'. He also did research and prepared the bibliography of writers in Warangal District.

Dr. Sriranga swamy's chief poetical works are Madhura, Shikharam, Manasa sancharare..., and Nirantaram. Some of his poems have been translated into Hindi, Kannada, Marathi, English and Serbocrotia of Bosnia. Four books of literacy criticism and research are to his credit. He has published morethan150 essays on culture, aesthetics and literature. He has edited for eleven books. He has even compiled information concerning warangal theatre and artistes. He has also written a detailed account of all temples in Warangal. He has edited an ancient palmyra manuscript Nigamantasara Sangraham.

Dr. Sriranga Swamy won several honours and awards including Somana Kalapeetham, Palakurthy for his commendable service to the cause of Telugu language and literature; Siripi Anjaneyulu Memorial Award given by Kala Jyoti, Dharmavaram and Yasala Religious and Literary Trust award given by Jateeya Sahitya Parishat, Siddipet. He has been associated with various literary organisations and has been Founder president of Srilekha Sahiti for over 22 years. He has been recently elected as Member of Warangal District Cultural Forum.

With the present work, Dr. Sriranga Swamy has crossed the arriers of language and culture by translating a Bosnia & Herzegovina oet, Dr Ajsa Dzemila Zahirovic's free verse poetry, Sarajevo to Ekashila in to Telugu.

With the advent of globalization, a complete and continued communication between different parts of the world has become a necessity. Inter-communication is possible only by means of translations from one language to another. Dr. Sriranga Swamy's translation is a commendable contribution in this direction.

Translation is a difficult feat, an art in itself. It is like a woman, either beautiful or faithful. Dr. Sriranga Swamy's translation, however has a fine blend of both translation and transcreation rendering the beauty of the poet's original thoughts through faithful translation. Dr. Sriranga swamy has convincingly presented the poet's lyrical treatment of love, exploring the tender emtotions through the imagery that is refreshingly original and forceful.

Dr. Sriranga swamy's present work, I hope will be a trend-setter in introducing a Yugoslov (Bosnia) classic to Telugu people and exposing us to the best heritage of Bosnia-Hezegovina.

6th August 1998

Univeristy of Delhi,
INDIA

- **Prof. RS Ganeswara Rao**
Secretary, TELUGU SAHITI
NEW DELHI

భావబంధురమైన అనుసృజన

- వి. వెంకట రామారావు

తెలుగునాట అనుసృజన సాహిత్యానికి ఆంధ్రమహాభారత రచన ద్వారానే పాదుపడింది. భారతాంధ్రీకరణలో అనువాదశైలికంటె అనుసృజనాత్మకతే ఎక్కువ. ఆధునికాంధ్ర సాహిత్యంలో పాశ్చాత్య భాషల నుండి, ప్రధానంగా ఆంగ్లం నుండి 'ఆంధ్రీకరణలు' కోకొల్లలుగా జరిగాయి, జరుగుచున్నాయి. విదేశీ భాషలకు, మన భాషకు అనుసంధానంగా ఆంగ్ల భాష కూడా గణనీయ పాత్ర వహించింది.

ఈ నేపథ్యంలో మిత్రులు. విమర్శక కవి డా॥ టి. శ్రీరంగస్వామి గారు 'యుగోస్లావియా' దేశానికి చెందిన డా॥ ఆయెషా జహీరోవిక్ డెజ్‌మిలా గారి కవితా సంపుటి నుండి కొన్ని కవితలను ఎన్నుకొని, మూలానికి విఘాతం కలుగనీయకుండా, భావ బంధురంగా 'సరయేవో నుండి ఏకశిలకు' అన్న శీర్షికతో అనుసృజన చేశారు. యుగోస్లేవియాకు చెందిన సెర్బో - క్రొషియన్‌లోనూ ఆంగ్లంలోను - ద్విభాషా ప్రచురణగా మన దేశంలో స్కైలార్క్ పబ్లికేషన్స్ అలీఘర్‌వారు వెలువరించారు.

ఐరోపాఖండంలోని యుగోస్లేవియా దేశంలో రాజకీయ అస్థిరత వలన, జాతి వైరుధ్యాల వలన, చాలా కాలంగా సాగిన అంతర్యుద్ధం ఇటీవలే ముగిసింది. బోస్నియా, హెర్జ్‌గోనియా వంటి చిన్న చిన్న దేశాలుగా విడిపోయాయి. ఇపుడు 'యుగోస్లోవియా' లేదు. సరజీవో ఈ దేశంలో ఒక నగరం డా॥ ఆయెషాఈ నగరానికి చెందిన కవయిత్రి. చారిత్రకంగా ఏకశిల నగరం ఎన్నో ఉద్యమాలకు నిలయం. 11, 12 శతాబ్దాల్లో కాకతీయుల రాజధాని - శైవ, వైష్ణవ మతోద్యమాలు, అనంతరం అసఫ్‌జాహి ప్రభువుల పాలన, అనంతరం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ విమోచనోద్యమం, స్వాతంత్ర్యానంతరం జై తెలంగాణ ఇలా 'నిరంతర సంఘర్షణ' అనేది ఈ రెండు ప్రాంతాలకు సాధారణ వస్తువు. అలా 'సరయేవోకు' ఏకశిలకు' చారిత్రకంగా, ఉద్యమపరంగా కొంత సారూప్యముంది.

ఆయెషా ప్రధానంగా మానవజీవనంలోని విభిన్నపార్శ్వాలను స్పృశిస్తూ, కళాసౌందర్యాల భూమిక పై రచనలు చేస్తున్నారు. విశ్వసాహిత్యంలోని విశిష్ట పాత్రలన్నీ ఆమె కవితా పుత్రికలే! ప్రకృతిలోని ప్రతి అణువు, అమె అక్షరాల్లో నర్తించే శిల్పాలే!

ఆయెషా 1970 దశకంలో భారతాన్ని దర్శించింది. భారతీయ సంస్కృతిని అధ్యయనం చేసింది. రామాయణ కావ్యంలో సమష్టి జీవన చైతన్యాన్ని దర్శించింది.

"If you are another Sita / of whom Valmiki / has ever thought / Iam not Rama / who could protect you / from the cruel hands / of your destiny (Seoul 1990)" అని ఇటీవలే వెలువడిన "Under Crown" లో స్త్రీవాద దృక్పథంతో ధ్వనింపజేయటం విశేషం. ఆమె రచనలు పృథ్వి పట్ల, సృష్టి పట్ల ఆరాధనను వ్యక్తం చేస్తూనే దివ్యమైన జీవనవికాసంకోసం, పర్యవసిస్తుంటాయి. వ్యక్తా వ్యక్త దృశ్యాల మధ్య సంతులనాన్ని, వివిధ మానవజీవన వేదనలని, అనుభూతులని, వినూత్న భావచిత్రాల ద్వారా చిత్రిస్తుంటాయి.

ఆయెషా కవితల్లోని అంశాలు డా॥ టి. శ్రీరంగస్వామి గారి భావుకతను ప్రేరేపించాయని, ఈ అనుసృజనాత్మక కవితా సంపుటి చెబుతుంది.

"నిన్ను చూచిన క్షణంలో
మోదుగు పూవునై జ్వలిస్తాను"

అని ఒక కవితలో పేర్కొన్నారు. అరుణారుణ వర్ణమైన మోదుగు (పలాశ) అగ్నిపూలకు సంకేతం. 'అగ్ని' చైతన్యానికి ప్రతీక. "అగ్నిమీళే పురోహితం" అని ఋగ్వేదం, "అగ్నే నయా సుపధారయా" అని ఉపనిషత్తుచెబుతుంది. జననం నుండి మరణం వరకు గల ప్రయాణం, జీవితం. ఈ ప్రయాణంలో రంగుల ద్వారాలు, అనురాగాల తరంగాలు గోచరిస్తాయి. "The moment you appeared / the fire appeard" అన్న ఆయెషా పంక్తులకు, భారతీయ దర్శనంగా, చిత్రించారు శ్రీరంగస్వామి.

"నిక్కచ్చిగా తప్ప ఏ రూపంలో నీదగ్గరకు రాగలను"! అని మొలకెత్తిన తొలికవిత ముప్పై ఆరుదళాల పుష్పగుచ్ఛంగా ఆత్మాశ్రయరీతిలో సాగి పరిమళించింది. ఏ దళానికాదళం ప్రత్యేకత కలిగి ఉన్నది.

ఆత్మ, పరమాత్మ, మృత్యువు, సృష్టి వంటి అంశాలపై అన్వేషణ 10,16,17,23,35 ఖండికల్లో కన్పిస్తుంది - అణువణువున చైతన్యం దర్శించాలని ఓ కవితలో మెరుస్తుంది.

నన్ను పుష్పంలో వీక్షించకపోతే

నన్ను కవిత్వంలో విశ్లేషించకపోతే!

'లోకకల్యాణార్థం కోసం సముద్ర హృదయుడిలా' ఉండాలని కవి ఆకాంక్ష. అందుకే ప్రపంచంలోని మానవుల బాధలు, కష్టాలు, కన్నీళ్ళు సుడిగుండాలు అన్నింటిని తట్టుకొంటూ -

నా చేతులు మాత్రం కటిక చీకటిలో
ఆశాదీపాన్ని వెలిగించడానికి ప్రయత్నం చేస్తున్నాయి
బాధాతప్త హృదయాలపై వర్షించిన మేఘమల్హరిలా!!

అని అంటారు

భౌతిక సుఖాల భ్రాంతి నుండివిడివిడి, తన మూలంలోకి వెళ్ళేటప్పటి అనుభూతుల్ని స్వగతంలా వెలువరించారు. జీవితాన్ని అనుభవిస్తేగాని కవిత్వం పుట్టదు. 'శతమేరువుల వెనుక'నుండి సైతం"ఆనందకేతనాన్ని ఎగురవేయగలగాలంటే" - "పదాల్లో చైతన్య దీపికలు" పొదగాలి. అవి ఆయెషా నుండి అంది శ్రీరంగస్వామి గారి కవితల్లో ఒదిగాయి.

'సరయేవో నుండి ఏకశిలకు' సాగిన మానవుని అక్షరానుభూతుల ప్రయాణమిది. Universal Elementsతో ఆ అనుభూతులకి వారధి, సారధియైన టి. శ్రీరంగస్వామి గారు మరొక కళాదీపాన్ని వెలిగించి సఫలీకృతులైనారు. వారికి అభినందనలు.

ఆగస్టు 25, 1998

వొద్దిరాజు వెంకట రామారావు
ఎం.ఏ(తెలుగు) ఎం.ఏ (సంస్కృతం)
ఆకాశవాణి వరంగల్ - 506 00

ముందుమాట

- డా॥ వి.వి.బి.రామారావు

అనువాదం, అనుసృజన ఈ రెండు ప్రక్రియలమధ్య విశేషమైన అంతరం ఉంది. మన దేశంలో ప్రజలు వివిధ బాషలు మాట్లాడుతున్నా, మన సంస్కృతి ఒకటే అవడం వలన అనువాదానికి ఒక భారతీయ భాష నుండి మరొక భారతీయ భాషలోకి అనువదించడంలో కొంత సౌలభ్యం ఉంది. విదేశీయ భాష నుండి మన దేశభాషలోకి అనువదించడంలో కేవలం భాషా పరమైనవేకాక, సంస్కృతీ పరమైన ఇబ్బందులూ ఎదురవుతాయి.

"కవిపదాలు, తత్సంబంధమైన చేతన - భావార్థాలూ చదువరి మనసులు కవిఅనుభూతికి భిన్నమైనవి కాకుండా ఉండాలన్నది కవితలోని అనుభూతిని ఆస్వాదించడానికి అవసరం. అనువాదంలో కవి నుండి చదువరికి అనుభూతి ప్రసారంలో కొంత బంధం కలుగుతుంది. పరభాష - విదేశీయ భాష - నూతన పదజాలం -వేరొక సుదూరకాల ప్రజల అభిరుచి, స్వభావం - ఇవన్నీ మూల కవితను మరొకలా మార్చడంలో కవిత ప్రభావం కొంతవరకయినా పలచబడుతుంది. పాండిత్యంవల్ల టిప్పణులు అధఃసూచికలు ఉపయోగించి దీనిని కొంతవరకు నివారించగలిగినా కేవలం అనువాదం పూర్ణ సజీవ సృజన కావడం కష్టం. కాబట్టి అనువాదానికి ప్రత్యామ్నాయం మూలభావాన్ని దగ్గరగా అందిచగలిగిన సుమారు సమాంతర కవితను 'ప్రతిభ'లో వినూత్న యత్నంగా అనుసృజించడమే....'

ఈ మాటలు నావేకాని భావాలు మాత్రం జి.సి. పాండే గారివి. డేవిడ్ రే అనే అమెరికా ఆచార్యుడు రాజస్థాన్ విశ్వవిద్యాలయానికి వచ్చి హాలుని గాథా సప్త శతిని గ్గురించి విని - ప్రాకృత, సంస్కృత భాషలలో దిగ్గండులవంటి ఆచార్యుల సహకారాలతో సప్తశతినుంచి 188గాథలను అనువదించడం, పుస్తకంపై అనువాదం అన్ని ఉన్న ఇది అనుసృజనలే. ఈ కృషికి ముందు మాటలురాస్తూ పాండే పై భావాలని ప్రకటించారు. హాలుడు సంకలనపరచిన గాథల రచనాకాలం కొన్ని వందల సంవత్సరాల క్రిందటిది. ఉద్దేశింపబడిన ప్రజ ముఖ్యంగా ప్రాకృత భాష వాడే దక్షిణ భారతీయులు. రాజభాష సంస్కృతం నేటి చదువరికి హాలుని కాలం కవితలపై మక్కువ ఉందనడానికి మంచి అభిరుచికి నిదర్శనం.

డా॥ టి. శ్రీరంగస్వామి అనుసృజించిన యుగోస్లావియాకవి ఆంగ్లానువాద కవితలు అందంగా ఉన్నాయి. ఇందలి కవితాసౌరభాలు మనకి ఆస్వాదయోగ్యంగా ఉన్నాయి. శ్రీరంగస్వామి అనుసృజించిన ఈ కవితలు. వేరొక సంస్కృతీ పుష్పాలయినా ఆఘ్రాణించడానికి అవరోధం లేకుండా చేశారు తమ అనుసృజన.

భారతీయ భాషలలో నుంచే ఒక భాష నుండి మరొక భాషలోకి అనువదిస్తున్నప్పుడు చిత్రమైన సమస్యలు ఎదురవుతాయి. వీటికి పరిష్కారాలు అప్పటికప్పుడు అనువాదకుడు వెదుక్కోవాలి. మరొక సంస్కృతి నుండి అనువాదం కష్టతరం. అనువాద సంస్కృతిలో "విల్లో" (ఓ వృక్ష విశేషం) కి భావస్ఫోరకమైన అర్థం ఆంగ్ల భాషలో పరిచయం ఉన్నవారికి తెలుస్తుంది. అయితే దానిని అలా ఉంచడానికి శ్రీరంగస్వామి గారికి కారణం, దానిని తెలుగు పాఠకుల కొరకు రాస్తున్నానని కాబోలు.

ఇంకొక కవితలో "పుష్పాక్షతలు - దక్షిణనాయకుడు" రాయగలగడానికి అనుసృజన అవకాశం కల్పించింది. అలాగే ఒక కవితలో మోదుగుపూలొచ్చాయి, కొన్ని కవితలు చదివితే అవి తెలుగు కవితలలాగే మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. రచయిత చెప్పారు కాబట్టి అవి అనుసృజనలు. చెప్పకపోతే తెలుగు కవితలే అనుకొంటాము.

స్వాతంత్ర్యానంతరం మన దేశంలో వచ్చిన మార్పుల్లో అతిముఖ్యమైనది సాహిత్యం. నిజంగా ప్రజాస్వామ్యీకరణ పొందడమే. సాహిత్యరంగంలో మాత్రమే సామాన్యుడికి మేలుకలిగింది. ఒక్క సాహిత్యకారులే సామాన్యుణ్ణి నిజంగా గౌరవిస్తున్నవారు. సామాన్యులకు ద్రోహం తలపెట్టనివారు.

చిరంజీవి డా॥ శ్రీరంగస్వామి విద్యేతర శాఖలో ఉద్యోగిస్తూ చేసిన అనుసృజన ప్రయత్నం బహుధా ప్రశంసనీయం. "సరయేవో నుండి ఏకశిలకు" బోస్నియా కవి ఆయెషా ఝుహిరోవిచ్ పయనించగలగడం అనుసృజన సాధించిన సత్కార్యం. కవిత్వంలో అభిరుచికలిగిన మన వారందరికీ బోస్నియాలోని సరయేవో, భారత్‌లోని మన ఏకశిలా నగరానికి (వరంగల్లు) రావడం ఎంతో సంతోషాన్ని కలుగ చేస్తుంది.

డా॥ శ్రీరంగస్వామి అనుసృజన వలన స్ఫూర్తి పొంది మరింత మంది మన వాళ్ళు అంతర్జాతీయ విఖ్యాతి నొందిన విదేశీయుల రచనలను, కవితలను మన ముందుకు తీసుకురావాలని నా ఆకాంక్ష. అలాగే మన భాషా రచనలూ, ఇతర భాషల ప్రజలలో వెలుగులు పూయించాలి. ఇది మనందరి "యాంబినేషన్" కావాలని నా ఆకాంక్ష.

27-6-98,

డా॥ వి.వి.బి. రామారావు

C-7, న్యూ టౌన్ షిప్
BTPS - బరదార్‌పూర
న్యూఢిల్లీ - 110 044

జాతీయకవి గుంటూరు శేషేంద్ర శర్మ గారికి,

డా॥ వి.వి.బి. రామారావు గారికి

ఆచార్య యస్.లక్ష్మణమూర్తి గారికి

శ్రీ వొద్దిరాజు వెంకట్రామారావు గారికి

ఆచార్య ఆర్.యస్. గణేశ్వరరావు గారికి,

శ్రీ పి.మోహన్ (కోరుకొండ) గారికి,

శ్రీ యం. వరదాచార్యులు గారికి,

ఆచార్య తంగిరాల సుబ్బారావు గారికి

డా॥ కె. దామోదర్ గారికి

శ్రీ పి. నరసింహా రెడ్డి గారికి,

అలాగే ఈ అనుసృజనలో తోడ్పడిన సహృదయులకు

నా కృతజ్ఞతాంజలులు

1

నిక్కచ్చిగా తప్ప
ఏ రూపంలో నీ దగ్గరకు రాగలను
వెనుకంజవేయని అడుగులతో తప్ప
విప్పారిన నేత్రాలతో తప్ప
నిన్నెలా నిర్ద్వంద్వంగా చూడగలను
గన్నేరుతో తప్ప
నిన్నెలా పూలతో కొలువగలను
నేను ఆత్మానుభూతితో తప్ప
నిన్నెలా ముద్దులతో ముంచెత్తగలను
నేను నీ వాడిని కానప్పుడు
బంధుత్వముతో ఎలా బందీ చేయగలను
నేను నీ గళంలో, నా స్వరంతో తప్ప
నిన్నారాధించడానికి ఏ పదాలు పాడగలను
నిన్ను ఏ సువర్ణాక్షరాలలో తప్ప
నీ గురించి ఎలా శాశ్వతీకరించగలను

సీతాకోకచిలుక ముద్దుకోసం
తపిస్తున్న పుష్పంలా
ముగ్ధమోహన బాలిక స్వచ్ఛతలా
కన్పిస్తుంది ఈ రోజు.
సంప్రదాయం నుండి
నిరంతరం నిజాన్ని శోధించే విద్యార్థి జీవితంలా ఈ రోజు.
ఊహలు అందిస్తున్నంత ఆప్యాయంగా
మధురతను చిందించే అక్షరాల్లా
ఆదిత్యుని వెలుగువాడలా ఈ రోజు.
సవ్యత్వం నింపుకొని
దిగివచ్చిన దేవకన్యలా
కాలచక్రం పుటల నుండి వెలువడే
క్షణాల కొరకు ఆర్తిగా చూస్తుందీ రోజు.

నేను హిమపాతానికి మాత్రం భయపడటంలేదు

కాని ...

నిత్యప్రభాకరమూర్తులకు ...

నిత్యప్రేమైకమూర్తులకు ... మాత్రం జడుస్తాను

చేతులు తాకీ తాకగానే

ప్రతిదీ ...

తన రంగూ, రూపూ మారుతుండడం

నేను గమనిస్తున్నప్పుడు

నా నేత్ర సంపుటిని ఎలా నిద్రింపచేయగలను

ఏ మార్పును అయినా ...

మీకెందుకు చెప్పడం ?

నే ... పోరాడతాను నిరంతరం.

నీడ తనను తాను పట్టుకొనగలదా

శిల ఫౌంటెన్‌లా విరజిమ్మగలదా

సూర్యుడు నిశాచరుడవగలడా

మోసానికి నిజం మాట అలవాటుందా ...

5

నా గుండె నిండా
నీ తలపులే ...
నీ రూపమంతా
నా కళ్ళలోనే,
నా గొంతులో
నీ పదధ్వని
నీ జీవన గమనం
నా బ్రతుకులోనే ...
నీకెలా కృతజ్ఞతలు చెప్పాలో
నాకర్థం కావడంలేదు ... మరి.

నా పిడికిలి తెరచినప్పుడు
నాచేతినిండా మట్టిని తీసుకుంటాను
అందులో నిన్ను చూసుకుంటాను
ఆనందంతో నా పిడికిలిలో దాచుకుంటాను
కాని ...
పిడికిలి తెరచినప్పుడు అందులో సెగలు
నీ కన్నులలోని ఎర్రజీరల అంతర్యం చూస్తాను
కొద్దిక్షణాలకు తెప్పరిల్లిచూద్దును కదా
అది మట్టితప్ప ఇంకేముందని ...
మళ్లీ నీ పాటవింటాను, కూనిరాగం తీస్తాను

నన్ను అవిశ్రాంతుణ్ణి చేస్తుంది

నీ సౌందర్యం

నీ హృదయ సౌశీల్యం

నీ మృణ్మయ భావపరిధులను దర్శించినపుడు

ఆర్తితో ... నీ వెచ్చటి ఒడిలో ఒదగనీ ...

నీ సాంగత్యం పదే పదే ...కల్పించమంటాను.

నేను ఏకాకిని కాను ...

కిటికీలో నుండి కాంతిపుంజము

దూరాన్ని కూడా మింగేస్తున్న ప్రేమతత్వము

అంతర్నేత్రములో ఉదయించింది

నవ్యరచనకు ... నాందిపలుకుతూ

సుదూర నిశి ప్రయాణంలో ...

ఆశాకిరణములా ...

ఏ ... తల్లి హృదయస్పందనయో !
ప్రేమ, ఆప్యాయత, ఆర్ద్రతలను
కలబోసుకొని జన్మించిన మహారాజు
ప్రేమ అనే రాయి ... ఆ తప్తహృదయుడిని
కఠోర విషాదాంతంగా బ్రద్దలు చేసింది
కాలయవనుడి నలుపును నులుముకున్న
మనస్సులను ప్రక్కకునెట్టి
అంతర్నేత్రముతో పరికించినప్పుడు
ఆ ప్రేమైకమూర్తి అందించిన
అమూల్యరత్నం ... "తాజ్‌మహల్"
ఆ సృష్టికర్తకు సాష్టాంగీకరిస్తాను
హృదయగానం ఆలపించిన
జంట గులాబి పూరేకులకు ...
ప్రేమకు స్వచ్ఛతను ఆపాదించిన అమరులకు
మళ్ళీ ... ఒకసారి
ఈ పుడమిన జన్మనివ్వమంటాను.

10

నిన్ను చూసిన క్షణంలో
మోదుగుపూవునై జ్వలిస్తాను
మోదుగు పూవునైనప్పుడు
ఆత్మావలోకనయై దర్శిస్తాను
ఆత్మావలోకనయైనప్పుడు
ఇంద్రధనస్సులా నర్తిస్తాను
ఇంద్ర ధనస్సు నైనప్పుడు
ప్రేమైకమూర్తి నవుతాను
ప్రేమైకమూర్తినైనప్పుడు
జీవన్మృతుడనవుతాను.

11

నిన్నుకలవాలంటే సందేహంగా ఉంటుంది
నీవు ఎప్పుడైతే కదలుతావో
నేను అప్పుడు గడ్డిపరకలా వణుకుతాను.
నీ హృదయం ద్రవించి
నీ పట్టుకుచ్చులాంటి బ్లౌజు మెత్తనవుతుంది
నేను నీ ఊహల ఆకాశంలో విహరిస్తాను.

నాలో నేను బందీనై నీ కొరకు నిరీక్షిస్తున్నాను
అందులో ఇంకెవరికీ చోటులేదు
నీ తలంపులతో బాధాతప్త హృదయుడనై
మాటరానివాడినై, భయవిహ్వాలుడనై
విసుగును రాళ్లతో వేధిస్తూ ...
నీవు తప్ప ప్రతిదీ అంధకారబంధురంగా అనిపిస్తుంది
అయినా ...
నీ తలంపనే కాంతి నన్ను ప్రకాశవంతుడిని చేస్తుంది.
"నీవు" అనే భావనను
నా ఉచ్ఛ్వాస నిశ్వాసాల నీడలలో పదిలపరచుకుంటాను

13

స్పందించిన హృదయంతో -

నా కలలను మూటకట్టుకొని వస్తాను

అయినా ... ప్రతిదీ ...

అద్భుతమైన మిరిమిట్లతో

చకితుడిని చేస్తుంది

ప్రతి స్వప్నం.

నేను స్వచ్ఛతలోని స్వచ్ఛతను చూడగలను
భూమ్యాకాశాలలోని కాలుష్యాన్ని స్వచ్ఛతతో శుద్ధిచేస్తాను
సమస్త జన జీవనావళికి
స్వచ్ఛత అనే అనురాగ ఆభరణాలను తొడుగుతాను.
స్వచ్ఛత కన్నమించినది ఏమీలేదని ...
అందులోనే మిమ్ములను పునీతులను చేస్తాను.

నీవు పాడే ఎదలోని పాటకు
తన్మయుడనై, దాహార్తినై
అర్ధనిమీలితుడనై నీవద్దకు వస్తాను
నమ్మకం లాంటి అపనమ్మకంతో ...
రోజులు గతిస్తున్నా ...
కాలచక్రం తన కర్తవ్యంను నిర్వహిస్తున్నా
బాల్చీని తన్నే ప్రయత్నంలో ఉన్నా ...
నీ పిలుపు కోసమే ...
నిరంతరం పరితపిస్తుంటాను.

నీ వొకసారి .... రా గలిగితే

నా శిలా హృదయంలో చోటుకల్పిస్తాను.

శిలలే నీకు ఆలవాలమైతే

సంద్రపు అలలలో నా మాటలను చిలికిస్తాను

నా అక్షరాలు - హోరై

నీ పునః సృష్టికి బీజాక్షరాలైతాయి

బాధా సర్పదష్టుడనై ...

అచేతుడనై ...

నీ వందించే ఆత్మీయతా జలపాతాల్లో

నిశ్చలంగా స్నానిద్దామని

అత్యాశతో ...

ఈ ఇరుకు వీధుల్లో

ఈ నిశ్చల నీలాకాశంలో

నా ఆత్మ నీకందిద్దామని

పరుగులు తీస్తున్నాను.

నీ హృదయమును అందుకోలేనంత
కొద్ది ... ఎడబాటులో నున్నానని
చెప్పడానికి బిడియపడుతున్నాను
నీ ఆలోచనల రహదారిలో నున్నా ...
నీ పెదాల కత్తులకు గురవుతున్నాను ...
అయినా ...
శతవిధాల అనుభూతుల వశములో ఉన్నా ...
శతగవాక్షుల దూరములో నున్నాను
శతమేరువుల వెనుకనున్నాను
శతకంఠాలతో గుణించుకుంటున్నాను
నీవు ... నా ... అనే నిజాన్ని.

ఎక్కడైతే ... అక్షరాలకు ముగింపులేదో ...

ఎక్కడైతే ... నక్షత్రాలు రాలిపోవో ...

ఎక్కడైతే ... జీవితపథగామి అలసిపోలేదో ...

ఎక్కడైతే ... హృదయాలు, అంతరంగాలు

ఓషధులకు కలుషితం కావో ...

సూదంటు రాయి మొనచేతికి తాకిన శబ్దానికి

నిద్రాభంగం కాని సుఖనిద్రాతప్తుడైనట్టు ...

అయినా -

నిరీక్షణకు అంతంలేదు

నా మేధస్సు మలినం కావడం లేదు

నా కోరికల తమస్సు రుద్రభూమియై

శిలాసదృశమైన అంతరంగం ద్రవిస్తుంది.

కొందరి పదాలు వింటే జీవిత చట్రాలరెక్కలు
    ద్విగుణ వేగముతో రాగలవు
కొందరి పదాలు వింటే తప్పిపోయిన పథికుడు
    మార్గాన్ని వెతుక్కోగలడు
కొందరి పదాలు వింటే నిర్లిప్త హృదయము
    ఆనంద కేతనం ఎగురవేయగలదు
అందుకే ...
ఆ పదాలు చైతన్య దీపికలు

ఆశయాల పర్వతశ్రేణుల
అధిరోహించడానికి ఊడిపోయిన లేసులను
ఊడలుగా చేసుకొని
నిరాశా, నిస్పృహల ఛాయలకు అవకాశం ఇవ్వకుండా ...
ఆనందోత్సాహపు ద్విగుణీకృతంతో
చరిత్ర పుటలను తిరిగేస్తూ
శిలాక్షరాలను లిఖిస్తూ
ధ్యేయపు నిచ్చెనను
నిస్సంకోచంగా ఒక్కొక్క మెట్టే దాటుతుంది
అభ్యుదయ నారి నిర్భయంగా

నేను కవిత్వంలో లీనమైనప్పుడు
నా ధ్యేయం నిన్ను గుర్తుంచుకుంటుంది
భూతకాలంనుండి వర్తమానానికి నా కోరికలను తట్టుతాను
అంతేకాదు ...
చెక్కిళ్ళలోని ఆర్ద్రత తొలగిపోకుండా
హృదయంలోని ఆత్మీయత ఇంకి పోకుండా
గుడిగంటల ధ్వనులు కర్కశించకండా
గుండెల్లో కసి పేరు కొనకుండా
పిల్లల రోదనల ధ్వనులు ముంచెత్తకుండా
నా ధ్యేయం నిన్ను జ్ఞప్తికి తెస్తుంది.
నేను కవిత్వంలో లీనమైనప్పుడు.

నేను శోధిస్తున్నాను
నా పుట్టుకగురించి
నా పూర్వీకుల జాతకాల గురించి
నా గత జన్మ జ్ఞాపకాల గురించి
నా మాతృమందిరపు ఆలయంలో
నన్ను మలిచుకుంటున్నాను
నీ తెల్లందనాలలో లీనం చేయడానికి
నా హృదయకవాటంలో ప్రేమను నింపడానికి
నీ హృదయకాసారంలో కమలాలను పుష్పింపచేయడానికి
నేను ఎప్పడూ సిద్ధమే ...
అంతే కాదు
నైరాశ్య హృదయాలను మీటి
ఆత్మీయతను నింపండని అర్థిస్తున్నాను.

నీవు నిరీక్షిస్తావని నేను గమనించాను

నీవు నా హరిత సతతమును కోరుతున్నావని విన్నాను

నా హృదయంలో వసంత గీతికల ఆయత్తం చేస్తున్న ధ్వని

అంతే కాదు ...

నీ ప్రేమ స్పందనలను నేను వినగలను.

గడ్డి పరకలలోని వసంతం కొరకు ఎదురుచూస్తున్నాను,

అంతేకాదు ...

నా నిరీక్షణకు ఇంకా ముగింపు లేదని.

25

దాహార్తినైనప్పుడు
నిప్పకణికనవుతాను
జ్ఞాపక చిహ్నాన్ని నిర్మించినప్పుడు
నా పరిధిని మూసివేస్తాను
నేను కవిత్వం వ్రాసినప్పుడు
మాత్రం ... తప్పకుండా పూరిస్తాను.

26

మత్తుగా వినీలాకాశం అంచులపై నిద్రిస్తున్న వేళ
జాగ్రదావస్థలోకి హెచ్చరించే స్నేహ హస్తం
తట్టిన అంతరంగ గవాక్షాన్ని,
మత్తిల్లిన ద్వారంలో సొమ్మసిల్లిన నేను
కాంతి పుంజాన్ని జారవిడుచుకున్నాను

నాకే గనక శక్తినిస్తే ...

భూమ్యాకాశాలకు కంచె వేస్తాను

మెట్లు నిర్మిస్తాను

అంతే కాదు ...

క్షణభంగురమైనా, నిశ్చలంగా

శ్వేతకపోతంలా, నిర్భయంగా

ఆకాశంలో విహరిస్తాను

ఈప్రపంచంలో అజరామరుడ నవుతాను

28

నా కళ్లు సతత హరితమును
నిరాకరిస్తున్నాయి
నా పాదాలు పథికతకు
నిరాకరిస్తున్నాయి
నా కలం డైలీ నిర్మాణానికి
నిరాకరిస్తున్నది
నా అస్తిత్వాన్ని అంబరం
నిరాకరిస్తున్నది
నా జీవిత సంధ్యా సమయంలో ...

29

వేలకొద్ది మిణుగురుల కాంతి తప్ప
ఒక్క నక్షత్రం కూడా లేదు
వందల కొద్ది జాలరుల జాడ కనబడడం లేదు
ప్రకృతి శాపంనకు ప్రతీకలా –
నా చేతులు మాత్రం కటిక చీకటిలో
ఆశాదీపాన్ని వెలిగించడానికి ప్రయత్నం చేస్తున్నాయి -
బాధాతప్త హృదయాలపై వర్షించిన మేఘమల్హరిలా –

నా జ్ఞాపకాలను తట్టినపుడు
మాతృత్వపు మమతలనే
"విల్లో" చెట్టునీడలో
దుఃఖ భాజితనై విశ్రాంతి తీసుకుంటున్నాను

నన్ను పుష్పంలో వీక్షించకపోతే -
నన్ను కవిత్వంలో విశ్లేషించకపోతే -
శీతవాతాతపాలకు మిమ్ములను గురి చేస్తాను
నీ కలయికే ...
ఒక వినూత్న సృష్టి
నువ్వేదో వైవిధ్యం చేకూరుస్తావని
మేము ఆశతో వస్తాం -
ఏదో ఒక సమ్మోహన శక్తి
నన్నెటో లాక్కువెళుతుంది
జీవితం ఒక మిధ్యా స్వరూపం
నువ్వు ఒక వైవిధ్యాన్ని చేకూరుస్తావని
మేము ఆశతోనే నిష్క్రమిస్తాం.

32

గతించిన జ్ఞాపకాలలో
ఆర్తినై భావస్ఫూర్తితో
ప్రతిరోజూ గాఢవిశ్వాసంతో
విభిన్న క్షణాలను సమ్మిళితంచేసుకుంటూ
విచ్ఛిత్తైన అణువణువునూ ఏకం చేస్తూ
నారాయణ, అల్లా, జీసస్ ఏకం అంటూ
లోకకళ్యాణార్థం నిష్క్రమించదలచుకున్నాను నేను
సముద్ర హృదయుడను కావాలనుకున్నాను
అంతేకాదు
స్వరరాగలహరి కోయిల స్వనంగా
రాగాలాపాన చేయాలని నా ఆకాంక్ష

నా ప్రేమను అందించడానికి
అహరహంగాను,
అవిశ్రాంతంగాను నిరీక్షిస్తున్న నా నేత్ర గవాక్షం వలె
విరబోసుకున్న శిరోజాల్లాంటి
నా కవితా సంపత్తులో
విశ్రాంతి తీసుకుంటున్నాడు సూర్యుడు

వెన్నెల కాంతుల్లో

'డ్రైనా" వంతెనపై నిలబడి చూస్తే

వివర్ణమైన స్ఫటిక తరంగాలు

సంభ్రమాశ్చర్యాలు బహుదూరంగా ఉండి

ఉత్తేజితుణ్ణి చేస్తున్నాయి

అనుభూతులు

క్షణం .. క్షణం ...

నాకలం స్రవిస్తున్న అక్షరాల బారినుండి
తప్పించుకున్న కాగితంలా ...
ఈ ప్రపంచంలో ప్రతిదీ సాధారణమే
అయినా ... వృత్తం ... అవృత్తం కావచ్చును
నా అక్షరాలు ఎవరినీ ఇబ్బంది పెట్టవు కలకాలం
గమ్యానికి రహదారి మెట్లు అడ్డంరావచ్చును
నా కలంలోని వాడి మందం కావచ్చును
వెలసిపోయిన అక్షరాలు ...
మేజా పైకి ఎక్కి వెక్కిరించవచ్చును
మృత్యువు తప్పదనే నిజాన్ని మరచినట్టుగా
నా కలం స్రవిస్తున్న అక్షరాల బారినుండి
తప్పించుకున్న కాగితంలా ....

దిండు గలీబులో

జ్ఞాపకాల క్షితులను కుడివైపున ...

ఏకాంతాన్ని ఎడమవైపున

భద్రపరచి బేరీజు వేసుకున్నప్పుడు

పుష్పాక్షతల పాదముద్రికలు

స్వచ్ఛందంగా నా హృదయంలో

చోటు చేసుకున్నాయి

దక్షిణ నాయకుడనై తమస్సుతో

నా గానం ... వినిపిస్తాను.

ABOUT THE AJSHA

Ajsha (Pan name Dzemila) Zahirovich was born on the first day of spring in the heart of old part of history and Olympic town of Sarajevo. She descends from Hacam family and on the mother's side Dzemila and on the father's side Ago from the Kurbegovich and Aganovich families. Her father Ago got a new family name after her grand-grand father Mula Zabir Aganovich. For many years she has been researching woman's poetry

POETRY BOOKS

THE PORCH (1981); BY THE WHITE EYE (1983)' TERRA MARE AMORE (1983)Italy (Italian); SAPNO KI CHAYAME (1985) : India (Hindi); VEDESHI MALLIGE (1985) India (Kannad); ANOTHER MOMENT (1987) selected poems, India (Serbo-Croatian-English); BY THE EDGE OF ROAD (1987) BRIDGE HAS EYES (1988) selected poems with comment, Egypt (Arabic); SPECIAL AJSA ZAHIROVIC'S POETRY NUMBER OF SKYLARK (1988) selected poems with critics, India (English); AK AUR BAZGHASHAT (1989) selected poems, India (Urdu); UNDER THE CROWN (1991), poems (English and Bosnian), from SARJEVO to EKASHILA (Telugu) India (1998).

EDITOR OF ANTHOLOGIES :

FROM VERSE TO POEM - Anthology women's poetry Bosnia and Herzegovina from 14th century to the 1950s (1985); SPECIAL YUGOSLAV WOMEN'S POETRY NUMBER OF SKYLARK (1986) - two editions India (English); SPECIAL BOSNIA & HERZEGOVINA POETRY NUMBER OF SKYLAK (1987) India (English); OMBRELA (1987) Greece (Greek); PAN Y SUENO - ANTHOLOGY DE LA POESIA FEMININA CONTEMPORANEA YUGOSLAVIA (Anthology of contemporary Yugoslav women's poetry) (1989) Mexico (Castilian); MALAYSIA - Anthology of Centemporary poetry (1990) Yugoslavia (Serbo - Croatian); THE POETIC VOICES OF WOMEN FROM ALL MERIDIANS (1991) Yugoslavia (Serbo - Croatian, English and the languages of the original); THE POETIC VOICES OF WOMEN FROM ALL MERIDIANS (1992) WAR BIBILIOPHILIC EDITION, Bosnia and Herzegovina (English, Bosnian and the languages of the original)

INCLUDED IN ANTHOLOGIES

WHEN THE SOUL IS HURT (1980) Yugoslavia (Serbo-Croatian); KOZARA THAT WONDERFUL MIRACLE (1982) Yugoslavia (Serbo-Croatian); VOICES FROM WITHIN (1984) Indian (English); SPECIAL YUGOSLAV WOMEN'S POETRY NUMBER OF SKYLARK (1986) India (English); SPECIAL BOSNA & HERZOGOVINA POETRY NUMBER OF SKYLARK (1987) India (English); CARTA INTERNATIONAL

DE POESIA (1987) Argentina (Spanish); ONE HUNDRED KANNAD POETS - ONE HUNDRED POEMS (1987) India (Kannad); SWARAMALIKA (A Collection of warangal writers poetry) (1987) India (Telugu); POETS FROM SIX CONTINENTS (1988) Thailand (Thai-English); EAST-WEST VOICES (An International Anthology of Poetry)) (1988) India (English); POETRY (INTERCONTINENTAL (1988) India (English); LEMON - 1(1989) Japan (Japaneese); WORLD POETRY 1988, 1989, SPECIAL ANTHOLOGY SUCCESS TO SEOUL OLYMPIAD '88 (1989) South Korea (English-Korean); WORLD POETRY 1990 -, BEST POEMS BY 300 EMINENT POETS IN 60 COUNTRIES (1990) India (English), VII ANTHOLOGIA DE POESIA CONTEMPORANEA (1990) Portugal (Spanish); MEROPATI PUTIH DAN PELANCI - THE WHITE DOVE AND THE RAINBOW, IN ANTHOLOGY OF POETRY (1990) Malaysia (Malaya - English); POETIC MOSAICS IN 1989 (1990) Japan (Japanese); METAPHOR BEYOND TIME) - Anthology of Contemporary World Poets (The 12th World Congress of Poets - in Seoul) (1990) South Korea (English); ...AUF DEN SPUREN DER MENSCHLICHKEIT (1990) Austria (German); LEMON - 3 (1990) Japan (Japanese); RISING STARS (An International Anthology of Contemporary Poetry in English) (1991) India (English); Haikai Anthology COOKING LIONS 1990 (1991) Japan (Japanese); THE POETIC VOICES OF WOMEN FROM ALL MERIDIANS (1991) Yugoslavia (Serbo - Croatian, English and the languages of the original); CARTA INTERNATIONAL DE POESIA (1991) Argentina (Spanish); INTERNATIONAL POETRY #68, BLUFFTON U.S.A. (Spaniah); WORLD POETRY 1996 (1996) Madras - India (English)

Her poems have been translated into : Italian, Turkish, Arabic, German, Greek, Spansh, Malaysian, English, Thai, Korean, Japanese, Maltese, Hindi, Urdu, Punjabi, Kannad, Oriya, Marathi, Gujrati, Bengali, Tamil, Telugu, Kashmiri, France.....Her Poems have been set to music (cassetes and LP).

AWARDS

World Academy of Arts and Culture U.S.A. has awarded Ajsha Zabirovich Honorary Doctor's Degree for Literature 1988. She was also nominated in 1988-1989 and 1990 for world's recognition "KAYA, a GOLD CROWN" distantly Schilla Kim So ro, which is given by World Poetry Research Institute, Cheongju in South Korea, and handed in October 1990. She is winner of three awards for poetry given at the Annonymous International Competitions in San Meteo, California U.S.A. in 1990. They are : Adult Literacy Arts - Poetry " ROBERT FROST" GOLD AWRD 1990 - GOLD AWARD "ROBERT FROST". Poetry, for a poem "Poetess in Bangkok" ad award W.B.YEATS " for a poem "Travei to Thailand - On the river Menan. Academy "Micehal Madhusudan", Calcutta-India has given to Ajsha Zabirovich award "MICHEAL MADHUSUDAN" for best work of poetry - 1990. Accademia Internazionale di "Pontzen" di Lettere, Scienze ed

Arti, Napoli-Italia, has given to Ajsha Zahirovich award SPLENDID 'LITTLE SILVER CROWN" AND RELATIVE ARTISTICAL PARCHMENT, PRIZE POETRY - 1991, International Poets Academy Africa - Anglo America-Asia-Europe-Latin America-Oceriia, Madras India , honour of 'FELLOW MEMBERSHIP and this unique award upon Ajsha Zahirovich INTERNATIONAL EMINENT POET with all rights and privileques there to pertaining (1991). The Australia Day Council, Australia, has given to Ajsha Zahirovich award "AUSTRALIA DAY MEDALLION" for Achievement - for international book of poetry 'UNDER THE CROWN' for 1991. International Society of Greek Writers - Letters, Arts, Culture The Board of Trustees of the ISGW wishing to honour both the work and the personality of Dr. Ajsa Zahirovich award her this INTERNATIONAL PRIZE FOR POETRY (1994) New Zealand Society of Authors (PEN New Zealand INC) Ouckland, has given to Ajsha Zahirovic award HONORARY MEMBERSHIP NZSA (PEN NZ Inc) (1994); Radio "Coridor" Sarajevo has awarded Ajsha Zahirovic "GOLDEN PLATE OF HUMANITY" (1996). She is the golden laurete of Australia or 1996 and winner of "GOLDEN MEDALLION DOVE IN PEACE 1996" with charter and CHARTER "POETRY DAY AUSTRALIA 1996" for excellent complete opus of poetry, for humaneness and contribution to peace, from Poetry Day Australian Dove Award, Australian.

She is a member of World Academy of Arts and Culture U.S.A of Counci' Directors World Poetry Research Institute in South Korea, of World's Women writers organization of U.S.A., Permanent Co-editor of international yourna for poetry "Skylark", India, member of Editorial Board "World Poetry", International Poets Academy, India.

She has been entered in : Who's Who in poetry, Who's Who of Intellectuals, The World Who's Who of Women, Dictionary of International Biography, Men of Achievement, MEN AND WOMEN OF DISTINCTION - IBC Cambridge, England, International Directory of distinguished Leadership, American Biographical Institute, Inc. S.A.D....


She took part in international meetings, conference and congress of poets: Struga (Macedonia), Mazaro Del Vallo (Sicilia), University "Dr. Taha Hussein" Al Minia (Egypt), "Kuala Lumpur World Poetry Reading '88 '90, '94 (Malaysia), X World Congress of Poets in Bangkok (Thailand), World Conference of Poets in Cheongju (South Korea), XI World Congress of Poets in Cairo (Egypt), XII World Congress of Poets in Istambul (Turkey), XV World Congress of Poets in Taipei (Taiwan) Republic of China, XVI World Congress of Poets in Maebashi (Japan)...

BIO - BIBILIOGRAPHY OF SWAMY

1. Name	:	Dr. T. Sriranga Swamy
2. Date of Birth	:	16th July 1950
3. Parents	:	Sri T. Ramanuja Swamy Smt T. Tayamma
4. Place of Birth	:	Parlapally Tq. & Dist. Karimnagar (A.P.)
5. Qualifications	:	B.Com., M.A. (Telugu); Ph.D.
6. Present & Permanent Address	:	5-11-481, Vidyaranyapuri, Hanamkonda Warangal - 506 009, Andhra Pradesh, INDIA
7. Books Published	:	*Poetry* 1. Madhura (1984) 2. Shikharam (1986) 3. Manasasancharare ...(1988) 4. Nirantaram (1996) 5. From Sarajevo to Ekasila (Transcretion) 1998 *Esssays* 1. Vipanchi (1986) 2. Devulapally Ramanuja Rao Oka Rekhachitram (1991) 3. Kovela Suprasanna Charyulu Vangmaya Jeevita Suchika (1991) 4. Sahitigavaksham (1998) *Research* 1. Warangallu Zilla Rachyitala Vangmaya Jeevita Suchika (Who is who of Warangal writers) (1987) 2. Viswanatha vari Krishna kavyalu (Thesis) (1994)
Edited Books	:	1. Chaitanya Freeverse Poetry (1980) 2. N.B.Rao Kavitha Samalochanam (1986)(Essays) 3. Diviti (Free verse) 1986 4. Swaramalika(Free verse) 1986 5. Prabhava (Free verse) 1987 6. Shukla (Free verse) 1989 7. Pramodootha (Free verse) 1989 8. Prajothpatti (Free verse) 1991 9. Ekashila Vythalikulu (Essays) 1991 10. Eshwara (Free verse) 1997


Un-Published Books	:	1. Shatakasahitya Vikasamu (After 1960's) 2. Nigamaanthasara Sangraham (Edited from Talapatra) 3. Warangal guide and Warangal main Temples 4. Warangal Natakaranga Charitra 5. Katragadda Sahitisamalochana 6. ...Other 200 articles published in various papers
Translation of Other Language	:	Few Poetry of English and Hindi Serobo-Croatian (From English Version)
Translation by Others	:	Serbo-Croatian (Bosnia) English Hindi Kannada
Associated with	:	1. Srilekha Sahithi, Warangal Founder & President 2. Authors Guild of India New Delhi - Member 3. INTACH, New Delhi _ Member 4. Dist. Cultural Council - Warangal Executive Member 5. Yuva Bharathi, Secunderabad - Life Member 6. Prasarika Literacy Monthly, Warangal - Honarary Editor 1980 to 1988
Awards		1. Swachhanda bhasha seva puraskaram (for last 25 yesrs of literary service) - Somana Kalapeetam Palakurthy - Warangal - 1995 2. Siripi Anjaneyulu Memorial Literary Award for 1995 - Kala Jyothi - Dharmavaram Ananthapur 3. Yasala Religious & Literary Award for 1996 -Jateeya Sahitya Parishat . Siddipet Medak. 4. Vijayabhavana Shityapuraskaram (1995) Vijayanagaram

from SARAJEVO to EKASHILA
(FREE VERSE)



AJŠA "DŽEMILA" ZAHIROVIĆ
Litt. Dr.
Bosnia and Herzegovina

Dr. T. SRIRANGA SWAMY
M.A., Ph.D.
Warangal - 506 009 INDIA



Published by SRILEKHA SAHITHI, *H.No. 5-11-481, Vidyaranyapuri, Hanamkonda, Warangal - 506 009, A.P., INDIA*

Copies : 1000
1998 September

Rs. 30/-

SRI SHANTHI OFFSET PRINTERS, Hanamkonda . Ph : 08712 - 79541